**Hall Ticket Number**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**Q.B.No.** | 8 | 2 | 3 | 2 | 1 | 4 |

**Booklet Code : D**

**Marks : 100**
**Time : 120 minutes**

**2T2**

**Signature of the Candidate** **Signature of the Invigilator**

## అభ్యర్థికి సూచనలు

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా పరిశీలించవలెను)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను గురించి, దయచేసి OMR పత్రము మీద ఇవ్వబడిన సూచనలు చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన OMR పత్రము మీద ముద్రించిన కోడ్ మరియు ప్రశ్నపత్రము కోడ్ ఒకటే అయినదో లేదో సరి చూసుకొనవలెను
3. **ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D) (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నయెడల, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రంను పొందగలరు.**
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్ష హాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైననూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు ¼ మార్కులను పొందిన మార్కుల నుండి తగ్గించబడును.**
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబు లేదా అత్యంత ఖచ్చితమైన జవాబుకు అనుగుణంగా OMR పత్రములోని తగిన (1), (2), (3) లేదా (4) సర్కిల్స్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించిన యెడల అట్టి ప్రశ్నలను నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము మార్చుట నిషేధము.
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునప్పుడు OMR పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

**This Booklet consists of 13 Pages for 100 Questions + 2 Pages of Rough Work + 1 Title Page i.e. Total 16 Pages.**

## SPACE FOR ROUGH WORK

**2T2** Booklet Code **D**

**Time : 2 Hours** **Marks : 100**

**Instructions :**

i) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు. ప్రతి తప్పు సమాధానానికి ¼ మార్కు తగ్గించబడును.

ii) దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **1, 2, 3** లేక **4** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్న సంఖ్యకు ఎదురుగా గల సంబంధిత వృత్తమును నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో నింపవలెను.

---

1. ఉపాధ్యాయుడు కథ చెప్తున్నప్పుడు విద్యార్థి తల ఊపటంకాని, ఊ.... కొట్టడం కాని చేయకపోవడానికి కారణాలు ఏమై ఉండవచ్చు? (దిగువున ఇచ్చిన సమాధానాలలో సరియైన జంటను గుర్తించండి)

అ. పిల్లవాడికి కథ ఆసక్తికరంగా లేకపోవటం

ఆ. కథ చెప్పేటప్పుడు అభినయాన్ని జోడించటం

ఇ. ప్రత్యక్ష వాక్యాలలో సరళంగా, హృద్యంగా కథ చెప్పటం

ఈ. పిల్లవానిలో ఏకాగ్రత, వినికిడిలోపం ఉండటం

(1) ఇ, ఈ (2) అ, ఈ (3) ఆ, ఇ (4) అ, ఆ

---

2. కింది మొదటివరుసలోని అంశాలతో రెండో వరుసలోని సంబంధ అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | రెండో వరుస |
|---|---|
| అ. విద్యార్థి తన అనుభవాలను వివరిస్తూ మాట్లాడటం | య. సృజనాత్మక సామర్థ్యం |
| ఆ. విద్యార్థి తాను చదివిన అంశాలను ఇతరులకు వివరించగలగడం | ర. నివేదిక రచనా సామర్థ్యం |
| ఇ. విద్యార్థి తాను సందర్శించిన ప్రాంతాన్ని వర్ణిస్తూ కవితరాయడం | ల. పఠనావగాహన సామర్థ్యం |
| ఈ. విద్యార్థి తాను నిర్వహించిన కార్యక్రమ వివరాలను పద్ధతిగ రాయడం | వ. భావానుక్రమతతో మాట్లాడే సామర్థ్యం |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలో సరిపోయేవి

(1) ర వ య ల (2) ల య ర వ

(3) ర య ల వ (4) వ ల య ర

---

3. మాంటిసోరి విద్యావిధానంలోని కీలకభావనలు

(1) వైవిధ్యత, శీలము, సత్యము (2) క్రమశిక్షణ, ప్రేమ, నిరోధము

(3) స్వేచ్ఛ, జ్ఞానేంద్రియ శిక్షణ, స్వయంవికాసం (4) నియంత్రణ, వికాసం, శిక్షణ

---

4. చూపుమేరకు, పలుకుమేరకు మధ్య సహసంబంధం లోపిస్తే ఏర్పడే దోషం

(1) భాషణ దోషం (2) పఠన దోషం (3) లేఖన దోషం (4) అవగాహన దోషం

---

5. భాషానైపుణ్య సాధనలో సరైన వరుసక్రమం.

(1) భాషణం, శ్రవణం, పఠనం, లేఖనం (2) శ్రవణం, భాషణం, లేఖనం, పఠనం

(3) పఠనం, శ్రవణం, భాషణం, లేఖనం (4) శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం

---

6. ఉపాధ్యాయుడు విద్యార్థులకు కథలు చెప్పేటప్పుడు ఉపయోగించదగిన వాక్యాలు

(1) పరోక్ష వాక్యాలు (2) ప్రత్యక్ష వాక్యాలు

(3) కర్మణి వాక్యాలు (4) సంశ్లిష్ట వాక్యాలు

---

7. "బోధనలో నిర్దిష్ట లక్ష్యసాధనకై నిర్వహించాల్సిన పరస్పర సంబంధం కలిగిన బోధన ప్రవర్తన - అంశీభూతాల సమితియే బోధన నైపుణ్యం" అని నిర్వచించినవారు.
(1) జహంగీర్ (2) బి.కె.పస్సి
(3) డ్వైట్.డబ్ల్యు.అలెన్ (4) జె.సి.క్లిఫ్ట్

8. బోధన నైపుణ్యాల సాధన కొరకు ఛాత్రోపాధ్యాయులు నిర్వహించే బోధన
(1) స్థూల బోధన (2) బృంద బోధన
(3) సూక్ష్మ బోధన (4) నమూనా బోధన

9. సూక్ష్మబోధనలో 'నైపుణ్య సముపార్జన దశ'లోని వరుసక్రమాన్ని గుర్తించండి.
(1) నైపుణ్యం ఎంపిక, నైపుణ్యం వివరణ, నైపుణ్య ప్రదర్శన, ఛాత్రుల పరిశీలన, చర్చ, మోడలింగ్
(2) పాఠ్యపథక రచన, బోధన, పరిపుష్టి, పునఃపథక రచన, పునఃబోధన, పునఃపరిపుష్టి, నైపుణ్యసాధన
(3) పాఠ్యపథక రచన, ఆర్జిత నైపుణ్యాలు, సంశ్లేషణం, సహజ తరగతిగది, స్థూల బోధన
(4) పాఠ్యపథక రచన, బోధన, పరిపుష్టి, నైపుణ్యసాధన

10. కింది మొదటివరుసలోని అంశాలతో సంబంధంగల రెండో వరుసలోని అంశాలను గుర్తించండి.

| | మొదటి వరుస | | రెండో వరుస |
|---|---|---|---|
| అ. | వార్షిక ప్రణాళిక | య. | ఒక పాఠాన్ని బోధించడం కొరకు తయారుచేసుకునే ప్రణాళిక |
| ఆ. | పాఠ్య ప్రణాళిక | ర. | 40 నిమిషాలపాటు బోధించడం కొరకు తయారుచేసుకునే ప్రణాళిక |
| ఇ. | పీరియడ్ ప్రణాళిక | ల. | ఒక సంవత్సరంలో నిర్వహించవలసిన విద్యా కార్యక్రమాల నిర్వహణ కొరకు తయారుచేసుకునే ప్రణాళిక |
| ఈ. | సంస్థాగత ప్రణాళిక | వ. | ఒక సంవత్సరంలో ఒక తరగతికి ఒక అధ్యయన విషయాన్ని (subject) బోధించడానికి తయారుచేసే ప్రణాళిక |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలో సరిపోయేవి
(1) ల య ర వ (2) య ర వ ల
(3) ర ల వ య (4) వ య ర ల

11. క్రింది నిశ్చయవాక్యం (ని), హేతువాక్యం (హే) యొక్క తప్పొప్పులను గుర్తించండి.
(దిగువున ఇచ్చిన సమాధానాలలో సరియైన జంటను గుర్తించండి)
నిశ్చయవాక్యం (ని) : తరగతిలో తెలుగు మాతృభాషగా గల విద్యార్థులే కాకుండా వివిధ భాషలు, మాండలికాలు, గృహభాషలుగా కలిగిన పిల్లలు తెలుగును ప్రథమ భాషగా నేర్చుకునే అవకాశం ఉంది.
హేతువాక్యం (హే) : అయినాకూడా, ఉపాధ్యాయుడు ప్రామాణిక తెలుగు భాషలో బోధనను నిర్వహిస్తే సరిపోతుంది.
(1) (ని), (హే) రెండూ సరైనవి (2) (ని), (హే) రెండూ సరైనవికావు
(3) (ని) సరైనది, (హే) సరైనది కాదు (4) (ని) సరైనది కాదు, (హే) సరైనది

12. కథానిక ప్రక్రియకు చెందిన పాఠం యొక్క బోధన పూర్తయిన తరువాత తరగతిలో విద్యార్థులచేత నాటకీకరణం చేయించటానికి ఉపాధ్యాయుడు ఏం చేయాలి?
   (1) 'కథానిక'లోని అంశానికి సంభాషణలురాసి, తానే ఆ సంభాషణలను తగిన హావభావ ప్రకటనతో చెప్పి ఆ తరువాత విద్యార్థులతో చేయించాలి
   (2) పిల్లల్నే సంభాషణలు రాసుకుని, పాత్రలను నిర్ణయించుకుని, విరామ సమయంలో ప్రదర్శించుకోమని సూచించాలి
   (3) పిల్లలు రాసిన సంభాషణలలోని తప్పులను, పాత్రల ఎంపికలో, హావభావ ప్రకటనలలోని దోషాలను ఎత్తిచూపాలి
   (4) పాఠ్యబోధన పూర్తయిన తరువాత, పిల్లలను ఆ తరువాతిరోజున పీరియడ్‌లో నాటకీకరణను నిర్వహించమని సూచించి, వారు నిర్వహించిన విధానాన్ని నిశితంగా గమనించి, వారిని ప్రశంసిస్తూ మరింత మెరుగుపరుచుకోవటానికి సూచనలివ్వాలి

13. క్రింది నిశ్చయవాక్యం (ని), హేతువాక్యం (హే) యొక్క తప్పొప్పులను గుర్తించండి.
   (దిగువున ఉన్న సమాధానాలతో సరియైన సమాధానాన్ని గుర్తించండి)
   నిశ్చయవాక్యం (ని) : పాఠ్యభాగం 'బుర్రకథ' అయితే, పలకరింపు, పునశ్చరణ చేసిన తరువాత, బుర్రకథను ప్రదర్శించాలి. ఆపైన పాఠ్యాంశ చర్చ, వివరణ నిర్వహించాలి.
   హేతువాక్యం (హే) : అప్పుడు, విద్యార్థుల అనుభవంలోకి 'బుర్రకథ కళారూపం' వస్తుంది.
   (1) (ని), (హే) రెండూ సరైనవి
   (2) (ని) సరైనది, (హే) సరైనది కాదు
   (3) (ని) సరైనది కాదు, (హే) సరైనది
   (4) (ని), (హే) రెండూ సరైనవి కావు

14. 'భాష యాదృచ్ఛిక సంకేతాల సముదాయం' అనడానికి కారణం
   (1) ఒక పదానికి నానార్థాలు, పర్యాయాలుండుట
   (2) ఒక పదంలో సారూప్యధ్వనులుండుట
   (3) ఒక పదం పదేపదే ఆవృత్తమవుట
   (4) ఒక మాట ఆత్మగౌరవకారణమగుట

15. భాష ఆవిర్భావానికి మూలకారణం
   (1) ఉత్పాదకత
   (2) భావ వినిమయం
   (3) ఆదరణీయత
   (4) సంభావ్యత

16. కింది ప్రవచనాల్లో సరియైనవి
   A) పరిమిత సాధనాలను అపరిమితంగా వాడుకచేసేది భాష
   B) ఓ వ్యక్తి తన ఆలోచనలను మరోవ్యక్తికి యాదృచ్ఛిక సంకేతాల ద్వారా వ్యక్తం చేసే విధానమే భాష
   C) వివిధ భాషణ అలవాట్లతో కూడిన సంక్లిష్ట వ్యవస్థ భాష
   D) భాష ఏ నియమాలూలేని వాక్యాల సముదాయం
   (1) A, B, C లు
   (2) B, C, D లు
   (3) C, D, A లు
   (4) D, A, B లు

17. భాష జన్మతః అలవడుతుందని అనుభవాలు కేవలం భావ ఉద్దీపనాన్ని కల్గిస్తాయని ప్రతిపాదించినది
   (1) ప్లాటో
   (2) డార్విన్
   (3) స్కిన్నర్
   (4) చోమ్‌స్కీ

18. సంస్కృతం, హిందీ, బెంగాలీ, గుజరాతీ వంటి భాషలు
   (1) నిషాదభాషలు
   (2) ఆర్యభాషలు
   (3) ద్రావిడభాషలు
   (4) మధ్యప్రాచ్యభాషలు

19. శిశువు తన సౌందర్యదృష్టిని, ఆనందాన్ని వ్యక్తం చేయడానికి ఉపయోగపడే సహజ మాధ్యమం
   (1) ద్వితీయభాష
   (2) తృతీయభాష
   (3) మాధ్యమభాష
   (4) మాతృభాష

20. 1906 సం॥లో బోధనభాషయైన ఆంగ్లానికి ప్రాముఖ్యతను తగ్గించి దేశభాషలకు ప్రాధాన్యమివ్వాలని సూచించిన జాతీయ విద్యాసంస్థ ప్రముఖులు
(1) మౌలానా అబుల్‌కలాం ఆజాద్ - బాలగంగాధర తిలక్
(2) రాజేంద్రప్రసాద్ - గాంధీజీ
(3) రవీంద్రనాథ్‌ఠాగూర్ - బిపిన్ చంద్రపాల్
(4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్ - నెహ్రూ

21. ఒక వ్యక్తిగాని వ్యక్తుల సమూహంగాని ఒకటి కంటే ఎక్కువ భాషలు మాట్లాడే స్థితి
(1) సాంస్కృతీకరణం (2) సామాజీకరణం (3) వైవిధ్యత (4) బహుభాషీయత

22. పాఠశాలల్లో మూడు భిన్నభాషలను ప్రథమ, ద్వితీయ, తృతీయభాషలుగా బోధించడానికి కారణమైనది
(1) త్రిభాషాసూత్రం (2) బహుభాషాసూత్రం
(3) భిన్నత్వంలో ఏకత్వం (4) ప్రణాళికాబంధం

23. "ఒక వర్గంలో ప్రజలు ఒకేవిధంగా మాట్లాడవచ్చు గాని వివిధ వర్గాల ప్రజల మధ్య ......." ఈ వాక్యాన్ని పూర్తిచేయగల వాక్యభాగం
(1) భాషా సార్వజనీనత హెచ్చు (2) భాషా సామాజికత కనబడదు
(3) భాషా సారూప్యతలు నిర్దిష్టంగా కనబడుతాయి (4) భాషావ్యత్యాసాలు నిర్ధిష్టంగా కనబడుతాయి

24. విద్యార్థికి మాతృభాష శిశువుకు తల్లిపాల వంటిదని పరభాష ద్వారా నేర్చేవిద్య సోపానాలు లేని సౌధం వంటిది అని అభిప్రాయపడినవారు.
(1) రవీంద్రనాథ్ ఠాగూర్ (2) వివేకానందుడు
(3) కృష్ణామీనన్ (4) విశ్వనాథ

25. పిల్లలు కుటుంబసభ్యుల నుండి, ఇరుగుపొరుగుల నుండి, సామాజిక వాతావరణం నుండి అలవరచుకొనే భాష
(1) ఆదిమభాష (2) నిర్జీవభాష (3) వైయక్తికభాష (4) ఇంటిభాష

26. పాఠ్యాంశాల బోధన ద్వారా విద్యార్థులలో ఆశిస్తున్న స్థూల ప్రవర్తనా మార్పులను తెలిపేవి
(1) ఉద్దేశాలు (2) స్పష్టీకరణలు (3) గమ్యాలు (4) లక్ష్యాలు

27. విద్యార్థి నేర్చుకోవలసిన అంశాలను స్పష్టంగా పేర్కొనడం ద్వారా, ఉపాధ్యాయుడు బోధించవలసిన అంశాలను కూడా నిర్దేశించేవి
(1) విషయ ప్రమాణాలు (2) సాధన ప్రమాణాలు
(3) అభ్యసన ప్రమాణాలు (4) బోధనోద్దేశాలు

28. ద్వితీయభాషగా తెలుగు బోధనోద్దేశాలలో అతిముఖ్యమైనది
(1) పిల్లలు అలంకారికశైలిలోను, ఛందోబద్ధంగాను ఉన్న రచనల విశిష్టతను అర్థంచేసుకుని ప్రశంసించగల్గుట
(2) భాషతోపాటు ఆభాషా సాహిత్యాన్ని పరిచయం చేయనక్కరలేదు
(3) పిల్లలు తేలిగ్గా ద్వితీయభాషలో భావవినిమయం చేయగలిగితే సరిపోతుంది
(4) భాషతోపాటు ఆభాషా సాహిత్యాన్ని, భాషీయుల సంస్కృతిని పరిచయం చేయుట

29. ఏడో తరగతి వాచకంలోని శతకసుధ, అమ్మజ్ఞాపకాలు, పల్లె అందాలు, ప్రేరణ వంటి పాఠాలను బట్టి మాతృభాషాబోధన ద్వారా విద్యార్థిలో ఎటువంటి విలువలను పెంపొందించాలని ఆశించవచ్చు.
(1) సామాజిక విలువలు (2) నైతిక విలువలు
(3) అన్ని రకాలైన విలువలు (4) సౌందర్య విలువలు

30. ప్రథమభాషగా తెలుగు బోధన ద్వారా (6 నుండి 10వ తరగతి) పాఠశాల స్థాయిలో సాధించవలసిన ప్రమాణాలను దేనిలో పొందుపరిచారు.
(1) జాతీయ విద్యా ప్రణాళికా చట్టం - 2005
(2) పిల్లల విద్యాహక్కు చట్టం - 2009
(3) భారతీయ భాషల బోధన ఆధారపత్రం - ఎన్.సి.ఇ.ఆర్.టి
(4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాప్రణాళికా చట్టం మరియు భాష మరియు భాషాబోధన ఆధారపత్రం - 2011

31. కర్తరి, కర్మణి వాక్యరూపాలను గుర్తించి వాటిని ఒక రూపం నుండి మరోరూపానికి మార్చడం - ఏ భాషా సామర్థ్యానికి సంబంధించినది?
(1) పదజాలం (2) స్వీయరచన
(3) భాషను వివరించే పదజాల అవగాహన (4) సృజనాత్మక వ్యక్తీకరణం

32. మొదటివరుసలోని అంశాలకు సంబంధించిన రెండో వరుసలోని అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | రెండో వరుస |
|---|---|
| అ. స్వీయరచన | య. వ్యాసాలు, కథలు మొదలైనవాటిని చదివి అర్థం చేసుకోవడం |
| ఆ. పదజాలం | ర. కథలను, కవితలను స్వంతంగా రాయటం |
| ఇ. సృజనాత్మక వ్యక్తీకరణ | ల. చదువుతున్న పాఠాలలోని జాతీయాలను, సామెతలను గుర్తించడం, సందర్భోచితంగా వినియోగించడం |
| ఈ. అవగాహనతో చదవటం | వ. చదివిన, చూసిన అంశాలను గురించి రాయడం |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలోని సరిపోయే అంశాలు
(1) ర య వ ల (2) వ ల ర య
(3) ర వ య ల (4) ల వ ర య

33. విద్యార్థులు 'సీత కష్టాలు' పాఠంలోని సీత పాత్ర పట్ల సహానుభూతిని, స్త్రీల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తారు. ఇది ఏ సామర్థ్యానికి గుర్తు?
(1) సృజనాత్మకత (2) ప్రశంసాపూర్వక సున్నితత్వం
(3) అవగాహన (4) సద్విమర్శ

34. 'అభ్యసనానికి' తప్పనిసరిగా కావలసినది ఏమిటి?
(1) సందర్భం (2) సమయం (3) సంసిద్ధత (4) అనురక్తి

35. శైశవ దశలో శిశువు తన భావాలను వ్యక్తపరచేవిధం.
(1) కళ్ళుమూయడం (2) ఏడవడం (3) అల్లరిచేయడం (4) బోర్లాపడడం

36. పిల్లలు 'ఖాళీపాత్రల' వంటివారు వాటిల్లో భాషనింపబడుతుంది అని పేర్కొనిన మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త.
(1) బ్రౌన్ (2) స్కిన్నర్ (3) చోమ్‌స్కీ (4) వైగోట్‌స్కీ

37. ఎన్ని సంవత్సరాల నుండి పిల్లల్లో భాషాభివృద్ధి ఎక్కువగా జరుగుతుంది?
(1) 3 సం॥ (2) 1 సం॥ (3) 2 సం॥ (4) 4 సం॥

38. ప్రతి వ్యక్తిలో సార్వత్రిక భాషా విభాగం, భాషాగ్రహణ పరికరం ఉంటాయని పేర్కొనిన భాషావేత్త ఎవరు?
(1) బండూర (2) స్కిన్నర్ (3) నోమ్ చోమ్‌స్కీ (4) వైగోట్‌స్కీ

39. మానసిక సామర్థ్యాల తేడా లేకుండా పిల్లలు వారి స్థానిక భాషలో ధారాళంగా ఎన్ని సంవత్సరములకు మాట్లాడగలరు?
(1) 2-3 సం॥ (2) 4-5 సం॥ (3) 5-6 సం॥ (4) 3-4 సం॥

40. 'వైగోట్స్కీ' ప్రకారం పిల్లల స్వయం నిర్దేశిత భాష ఏది?
(1) వ్యక్తిగత భాష (2) అహంకేంద్రక భాష
(3) సంస్కృతిపరమైన భాష (4) సాంఘిక భాష

41. శైశవదశలో "పిల్లవాడు తల్లిదండ్రులను 'నమూన'గా తీసుకొని తన భాషను అభ్యసించి, అభివృద్ధి చేసుకుంటాడు". అని చెప్పిన మనోవైజ్ఞానికవేత్త
(1) స్కిన్నర్ (2) బండూర (3) చోమ్‌స్కీ (4) హన్‌లన్

42. 'భాష' అన్ని ఉన్నత సంజ్ఞానాత్మక ప్రక్రియలకు మూలం అని పేర్కొనిన భాషావేత్త.
(1) పియాజే (2) వైగోట్స్కీ (3) చోమ్‌స్కీ (4) స్కిన్నర్

43. 'సాధారణంగా కౌమారదశలోని విద్యార్థులు భావోద్వేగాలను అదుపులో ఉంచుకోలేరు' దీనిని ఏరకమైన ఆటంకంగా గుర్తించవచ్చు.
(1) సాంఘిక పరిసర ఆటంకం (2) భౌతిక ఆటంకం
(3) శారీరక ఆటంకం (4) మానసిక ఆటంకం

44. "మన సంస్కృతి పరంపర నుండి ఆశించదగిన అనుభవాలైన జ్ఞానం, అవగాహన, నైపుణ్యాలు వ్యవస్థీకరించే యోజన" అనునది
(1) జాతీయ విద్యావిధానం (1986) విద్యాప్రణాళికకు ఇచ్చిన నిర్వచనం
(2) కన్నింగ్‌హాం విద్యాప్రణాళికకు చేసిన నిర్వచనం
(3) యశ్‌పాల్ 'భారంలేని విద్య' అనునివేదికకు రాసిన ముందుమాట
(4) కనిష్ఠ అభ్యసన స్థాయిలను సిఫార్సుచేసిన ధావే అభిప్రాయం

45. రాష్ట్రవిద్యా ప్రణాళికాచట్రం - 2011 తయారీలో నిపుణులు దృష్టియందుంచుకొన్న విషయాల్లో సరియైనవి
A) జాతీయ విద్యాప్రణాళికాచట్రం (2005)
B) జాతీయ విద్యాకమీషన్ ప్రతిపాదనలు
C) భారంలేని విద్య-నివేదిక, విద్యాహక్కు చట్టం
D) రాధాకృష్ణన్ కమీషన్ నివేదిక-ముదలియార్ నివేదిక
(1) B, C, D లు (2) A, B, C లు (3) C, D, A లు (4) D, A, C లు

46. 'రాష్ట్ర ప్రభుత్వం 2011 లో సిద్ధంచేసిన 'భాషాబోధన' ఆధారపత్రాన్ననుసరించి భాషా విషయ ప్రణాళిక తయారీలో దృష్టియందుండాల్సినది' - ఇందుకు కింది వాటిలో సమీపవర్తి సమాధానం
(1) కంఠతాపట్టుటకు అనువుగా ఉండుట (2) విషయవిస్తరణ అధికంగా ఉండుట
(3) జ్ఞాననిర్మాణానికి తోడ్పడుట (4) అభ్యాసాలకు అనువుగా ఉండుట

47. భాషావాచకాల్లోని పాఠ్యాంశాలు
A) పిల్లల జ్ఞానాత్మక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలకు అనువుగా ఉండాలి
B) ఆశిస్తున్న విద్యాప్రమాణాల సాధనకు అనువుగా ఉండాలి
C) సృజనాత్మకతను పెంపొందించుటకు తోడ్పడాలి
D) అత్యంత సుబోధకంగా ఉండాలి
పై నాల్గింటిలో అత్యంత సమీపవర్తి సమాధానాలు
(1) A, B, C లు (2) B, C, D లు (3) C, D, A లు (4) D, A, B లు

48. సమగ్ర పథకం, యూనిట్ పథకం అను వ్యవహారమున్న పథకం
(1) పాఠ్యవిభాగ పథకం (2) పాఠ్య పథకం
(3) పీరియడ్ పథకం (4) సహపాఠ్య పథకం

49. పాఠ్యపుస్తకాల్లో అభ్యాసాలుండాల్సిన తీరు
(1) తల్లిదండ్రులు సాయంచేస్తేనే సమాధానాలు రాయుటకు వీలుండుట
(2) మూసపద్ధతిలో ఉండుట
(3) యాంత్రిక సమాధానాలిచ్చు అవకాశముండుట
(4) ఆలోచనలను రేకెత్తించి, అన్వేషణలకు ప్రాధాన్యతనిచ్చుట

50. కింద మొదటివరుసలోని అంశాలకు సంబంధించిన రెండోవరుసలోని అంశాలను గుర్తించండి.

| మొదటి వరుస | | రెండో వరుస | |
|---|---|---|---|
| అ. | సూక్ష్మభేద గ్రాహక శ్రవణం | య. | విన్నవిషయం గురించి, మెచ్చుకుంటూ మాట్లాడగలిగేలా, వినడం |
| ఆ. | విస్తార శ్రవణం | ర. | విన్నవిషయాల గురించి విమర్శించగలిగేలా వినడం |
| ఇ. | విమర్శనాత్మక శ్రవణం | ల. | వినేటప్పుడు విషయంలోని ముఖ్యసారాంశాన్ని గ్రహించ గలిగేటట్లు వినడం |
| ఈ. | ప్రశంసా శ్రవణం | వ. | వినేటప్పుడు దేనిని గ్రహించాలో, దేనిని గ్రహించకూడదో గుర్తించగలిగేట్లు వినడం |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలోని సరిపోయే అంశాలు
(1) ర వ య ల (2) ల య ర వ
(3) వ ల ర య (4) ర య ల వ

51. విద్యార్థిలో కనిపిస్తున్న అభ్యసనపరమైన పరిమితుల తీవ్రతను, కారణాలను, నిర్ధారించేందుకు నిర్వహించే పరీక్ష ఏమిటి?
(1) మనోవైజ్ఞానిక నికష (2) లోపనిర్ధారణ నికష
(3) ప్రాగుక్తిక నికష (4) సామర్థ్య నికష

52. దిగువున ఇవ్వబడిన నిశ్చయ వాక్యం (ని), హేతువాక్యం (హే) యొక్క తప్పొప్పులను గుర్తించండి.
నిశ్చయవాక్యం (ని) : సంగ్రహణాత్మక పరీక్ష నిర్వహణలో ఉపాధ్యాయుడు ప్రశ్నాపత్రం ఆధారంగా ప్రాథమిక సమాధానపత్రం (key) తయారుచేసుకోవలసిన అవసరం లేదు.
హేతువాక్యం (హే) : ఎందుకంటే, సంగ్రహణాత్మక ప్రశ్నాపత్రంలో ప్రశ్నలు స్వభావరీత్యా సొంతంగా రాయడానికి, విశ్లేషణాత్మకంగా రాయడానికి వీలుగా ఉంటాయి.
(1) (ని), (హే) రెండూ సరైనవి కావు (2) (ని), (హే) రెండూ సరైనవి
(3) (ని) సరైనది, (హే) సరైనది కాదు (4) (హే) సరైనది, (ని) సరైనది కాదు

53. మొదటివరుసలోని ప్రశ్నారూపాలతో రెండో వరుసలోని లక్ష్యాలను జతపరచండి.

| | మొదటి వరుసలోని ప్రశ్నారూపాలు | రెండో వరుసలోని లక్ష్యాలు |
|---|---|---|
| అ. | 'గ్రంథరచనా కాలములను తెలుసుకొనుటకు చరిత్రయే ఆధారము' ఈ వాక్యాన్ని ఆధునిక భాషారూపంలో వ్రాయండి | య. జ్ఞానం |
| ఆ. | స్త్రీలు పూర్వకాలంలో, నేటికాలంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తులనాత్మకంగా చర్చించండి | ర. అవగాహన |
| ఇ. | గురజాడ 'దేశమంటే మనుషులోయ్' అనడం వెనుక వున్న భావాన్ని విశదీకరించండి | ల. వినియోగం |
| ఈ. | 'కన్యాశుల్కం' నాటకం యొక్క రచయిత ఎవరు? | వ. విశ్లేషణ |

మొదటివరుసలోని ప్రశ్నల రూపాలు అ ఆ ఇ ఈ లకు సరిపోయే రెండోవరుసలోని లక్ష్యాలు

(1) వ ల య ర
(2) ర య ల వ
(3) ల వ ర య
(4) ర య వ ల

54. సంయుక్తాక్షరాలు గల పద్యాన్ని రాగయుక్తంగా చదవాలనుకున్న వ్యక్తి నాలుక మడతపడి వుండుట ఏ ఆటంకం క్రిందికి వస్తుంది?

(1) మానసిక (2) శారీరక (3) భౌతిక (4) సాంఘిక

55. "Individuals with Disabilities Education Act" (IDEA) ఏ సంవత్సరంలో ఏర్పడింది?

(1) 1995 (2) 1990 (3) 1991 (4) 1994

56. "అభ్యసన వైకల్యం" అను భావనను మొట్టమొదటిసారిగా ఉపయోగించిన మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త ఎవరు?

(1) హెర్మెన్ (2) డా॥ శామ్యుల్ కిర్క్
(3) డన్ (4) హెలెన్ కిల్లర్

57. కుడి-ఎడమల మధ్య తేడాను గుర్తించటంలో తరచూ ఇబ్బంది పడుతుంటే దానిని ఏ వైకల్యం అంటారు?

(1) డిస్‌ఫేసియా (2) అఫేసియా (3) డిస్‌లెక్సియా (4) అలెక్సియా

58. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను సాధారణ విద్యార్థులతో కలిపి విద్యను అందించే విధానం ఏమిటి?

(1) నియత విద్య (2) సమ్మిళిత విద్య
(3) అనియత విద్య (4) వ్యక్తిగత విద్య

59. అక్షరాలను, పదాలను చూసింది చూసినట్లు రాయటంలో ఇబ్బందిపడుతుంటే అది ఏ వైకల్యం?

(1) డిస్‌కాల్కులియా (2) డిస్ గ్రాఫియా (3) డిస్‌లెక్సియా (4) డిస్‌ఫేసియా

60. వికలాంగుల చట్టం ఎప్పుడు ఏర్పడింది.

(1) 1992 (2) 1995 (3) 1993 (4) 1994

61. పిల్లలు పదాలను అర్థంచేసుకోవడంలోను, తిరిగి దానిని వ్యక్తపరచటంలోను సమస్యను ఎదుర్కొంటుంటే దానిని ఏ వైకల్యం అంటారు?

(1) డిస్‌లెక్సియా (2) డిస్‌గ్రాఫియా (3) డిస్‌ఫేసియా (4) డిస్‌కాల్కులియా

62. 2011లో మన రాష్ట్రప్రభుత్వం (ఆనాటి) నిపుణులసాయంతో సిద్ధంచేసిన విద్యావిషయక ఆధారపత్రాలు
(1) 11 (2) 15 (3) 18 (4) 16

63. మనదేశంలో విద్యావిషయకంగా 2009 నుండి అమలులోకి వచ్చిన కేంద్ర చట్టం.
(1) విద్యాహక్కు చట్టం (2) బాలల హక్కుల చట్టం
(3) విశ్వవిద్యాలయాల చట్టం (4) సాంకేతిక విద్యా చట్టం

64. 2005 నాటి జాతీయ విద్యాప్రణాళికా చట్రం రూపొందుటకు ప్రాతిపదికలైన వాటిలో సరియైనవి.
A) జాతీయ విద్యావిధానం B) యశ్‌పాల్ కమిటీ నివేదిక
C) మాధ్యమాల చట్టం D) పాలనాసూత్రాలు
(1) B మరియు D లు (2) A మరియు B లు
(3) C మరియు D లు (4) D మరియు A లు

65. కింది ప్రవచనాల్లో సరియైనవి
A) ఉపాధ్యాయుడు పిల్లలతో విరివిగా మాట్లాడించాలి
B) నిరంతరం ఉపాధ్యాయుడు పిల్లల మధ్య తిరుగాడాలి
C) పిల్లల వాక్యనిర్మాణరీతులను ఉపాధ్యాయుడు సంస్కరించాలి
D) పిల్లలను నిశ్శబ్దంగా కూర్చోమనాలి
(1) C మరియు D (2) D మరియు B (3) B మరియు C (4) A మరియు C

66. రాష్ట్రాలు సమాఖ్య ప్రభుత్వం మధ్య (మనదేశంలో) వ్యవహారాలు ఇరుపక్షాలు అంగీకరించిన మీదట హిందీలో జరగాలని నిర్దేశిస్తున్న మన రాజ్యాంగ అధికరణం
(1) 346 (2) 334.1 (3) 29.1 (4) 356

67. మన రాజ్యాంగ అధికరణం (350-ఎ) ప్రకారం రాష్ట్రాలు, స్థానిక సంస్థలు తమ ప్రాధికార ప్రాంతంలో కల్పించాల్సిన సౌకర్యాలు.
(1) పిల్లలు హిందీలో విద్యాభ్యాసం చేయుటకు
(2) పిల్లలు తమ మాతృభాషలో విద్యాభ్యాసం చేయుటకు
(3) పిల్లలు ఆంగ్లంలో విద్యాభ్యాసం చేయుటకు
(4) పిల్లలు తమకిష్టమైన విషయం చదువుటకు

68. జాతీయ విద్యా పరిశోధన శిక్షణమండలి (NCERT) రూపొందించిన 10+2+3 విద్యాప్రణాళికా నివేదిక అమలుచేయాలన్న సూత్రం
(1) బహుభాషా సూత్రం (2) ద్విభాషా సూత్రం
(3) త్రిభాషా సూత్రం (4) ఐచ్ఛిక సూత్రం

69. ప్రాంతీయ భాషలు, ఆంగ్లంలో గల ప్రావీణ్యతలను ముడిపెట్టుటకు ఏ ప్రయత్నమూ జరుగనందున దేశంలో విద్యావిషయక సామాజిక అసమానతలకు అవకాశమేర్పడిందని అభిప్రాయపడిన సంస్థ
(1) C.I.I.L (2) S.I.E.T (3) C.C.E.RT (4) M.C.H.R.D

70. పద్యమును ఏ పాదానికి ఆ పాదం కాక, అన్వయక్రమంలో వివరించు బోధన పద్ధతి ఏది?
(1) చర్చా పద్ధతి (2) ప్రతి పదార్థ పద్ధతి
(3) పూర్ణ పద్ధతి (4) ఖండ పద్ధతి

71. విద్యార్థి కావ్యంలోని పాత్రల స్వభావమును వివరించి చెప్పగలిగే లక్షణం
(1) రసానుభూతి (2) భాషాభిరుచి
(3) మనోవైఖరులు (4) సంస్కృతి, సంప్రదాయాలు

72. ఆదర్శపఠనంలో భాగంగా ఒక ఉపాధ్యాయుడు 'కఠినమైన' పద్యాన్ని చదువుతున్నాడు. మూడోసారి ఆ పద్యాన్ని ఏవిధంగా చదవాలి?
(1) రాగయుక్తంగా (2) విసంధి పాటిస్తూ
(3) అన్వయ పూర్వకంగా (4) ఉదాహరణ పూర్వకంగా

73. 'తెలిసిన దాని నుంచి తెలియని దానికి' అనే విద్యా మనోవిజ్ఞాన శాస్త్రసూత్రం ఆధారంగా రూపొందించిన సోపానం ఏది?
(1) పునర్విమర్శ (2) పూర్వజ్ఞాన పరిశీలన
(3) గైహికం (4) ప్రదర్శన

74. వ్యాకరణాంశాలకు ప్రాధాన్యం ఇవ్వవలసిన బోధన ఏది?
(1) పద్య బోధన (2) వ్యాస బోధన
(3) ఉపవాచక బోధన (4) గద్య బోధన

75. కింది వానిలో గద్యబోధన ఉద్దేశం
(1) రచన నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుట
(2) గద్య ప్రశంసామార్గాలు తెలిపి ఉత్తమ విమర్శకులు కావడానికి సహాయపడుట
(3) విద్యార్థుల్లో భాషాజ్ఞానం అభివృద్ధి చేయుట
(4) పద స్వరూప స్వభావాలను గ్రహింపచేయుట

76. తెలుగు సాహిత్యంలో మొదటి గద్యరచన ఏది?
(1) బాల వ్యాకరణం (2) రాయవాచకం
(3) నిర్వచనోత్తర రామాయణం (4) రాజశేఖర చరిత్ర

77. భాషణ మర్యాదలను పాటించుట, సభాకంపాన్ని దూరం చేయుట, పాత్రల స్వభావాన్ని గ్రహించునట్లు చేయుటకు ఉపకరించేది.
(1) బాల్యోపచారము (2) ప్రాచార్యకము
(3) ప్రసంగము (4) నాటకీకరణము

78. నిగమోపపత్తి పద్ధతిలో సూత్రాన్ని వివరించి ఉదాహరణలిచ్చు బోధన సందర్భం
(1) అనుబంధ బోధన (2) అభ్యాస బోధన
(3) వ్యాకరణ బోధన (4) ప్రత్యేక బోధన

79. 'అభ్యాసకులు పరిసర వాతావరణం నుండి స్ఫూర్తిని పొందినపుడు భయరహితమైన, స్వేచ్ఛాయుతమైన భావ ప్రకటనకు అవకాశమున్నప్పుడు చక్కని అభ్యాసన వాతావరణం లభించినపుడు అభ్యాసనం జరుగుతుంది' అను మౌలిక భావన
(1) కృత్యాధార అభ్యసనానికి చెందినది (2) పుస్తకాధార అభ్యసనానికి చెందినది
(3) ఉపాధ్యాయకేంద్రిత అభ్యసనానికి చెందినది (4) బృందబోధనకు సంబంధించినది

80. సామాజిక వాతావరణములో ఇష్టపూర్వకంగా, ఉద్దేశపూర్వకంగా నిర్వహించే కార్యక్రమం
(1) అనురక్తి పద్ధతి (2) జట్టుపై జట్టు పద్ధతి
(3) అక్షర పద్ధతి (4) ప్రాజెక్టు పద్ధతి

81. మనోవైజ్ఞానికుల అభిప్రాయంలో క్రీడ శిశువుచేసే ఒక
(1) లోపక్రియ (2) నిర్మాణాత్మక ప్రక్రియ
(3) అనుబంధ ప్రక్రియ (4) ఫలితక్రియ

82. విద్యాఫలితాలను సాధించడానికి విద్యార్థికి, కంప్యూటర్ నియంత్రిత ప్రదర్శనలకు, ప్రతిస్పందిత ప్రవేశ ఉపకరణాలకు మధ్య జరిగే పరస్పరచర్య
(1) కంప్యూటర్ సహాయక శిక్షణ (2) కంప్యూటర్ రచన
(3) కంప్యూటర్ సహాయంతో వినియోగము (4) కంప్యూటర్ యాంత్రికత

83. బోధనాభ్యసన కార్యక్రమంలో కంప్యూటర్ల వినియోగ విధానంలోని ఉపగమాల్లో సరియైనవి.
A) యాంత్రిక ఉపగమం B) పరస్పరచర్యా ఉపగమం
C) విశ్లేషణా ఉపగమం D) పఠన ఉపగమం
(1) A మరియు C (2) A మరియు B (3) A మరియు D (4) B మరియు C

84. కంప్యూటర్ సహాయక అభ్యసనంలో ఇమిడియున్న సామగ్రిలో సరియైనవి
A) సమాచార సాంకేతిక విజ్ఞానం B) ఎలక్ట్రానిక్ బోధన
C) కంప్యూటర్ D) పటాలు-చిత్రాలు
(1) B, C మరియు D లు (2) C, D మరియు A లు
(3) D, A మరియు B లు (4) A, B మరియు C లు

85. విద్యార్థుల సామాజిక అవగాహనకు, ఆచరణాత్మక కృషికి సహజాతాల తృప్తికి, సంస్కృతీ సంప్రదాయాల గ్రహణకు ఉపకరించే కార్యక్రమాలు
(1) బోధన కార్యక్రమాలు (2) సహపాఠ్య కార్యక్రమాలు
(3) అదనపు కార్యక్రమాలు (4) సాంస్కృతిక కార్యక్రమాలు

86. 'బోధన, శిక్షణ సన్నివేశాల్లో ఆలోచనలు పంచుకోవడానికి తోడ్పడే వస్తు సముదాయమే బోధనోపకరణాలు' అని నిర్వచించినది.
(1) బ్రూనర్ (2) స్కిన్నర్ (3) ప్రీస్ట్లీ (4) ఎడ్గార్ డేల్

87. చదవడం, వినడం, చూడటం ద్వారా జ్ఞప్తియందుండు విషయశాతం - వరుసగా
(1) 20%, 10%, 30% (2) 30%, 40%, 50%
(3) 10%, 20%, 30% (4) 20%, 30%, 50%

88. శ్రవణ ఉపకరణాల్లో ప్రముఖమైనది
(1) రైలు కూతలు, కార్టూన్లు (2) రేడియో, టేప్‌రికార్డర్
(3) టెలివిజన్, కార్టూన్లు (4) ఫ్లానెల్ బల్లలు, కదిలేబొమ్మలు

89. భాషాసాహిత్య కార్యక్రమాల్లో ప్రముఖమైనది
(1) ఉక్తరచన-వక్తృత్వం (2) మేధోమథనం
(3) అంతర్వీక్షణం (4) సమవీక్షణం

90. కళాకారులను, పండితులను, కవులను పాఠశాలకు ఆహ్వానించి వారి ప్రసంగాలను ఏర్పాటుచేయుట ద్వారా విద్యార్థులకు కల్గే ప్రయోజనం

(1) నేత్రోత్సవమగుట
(2) సహృదయస్పందన
(3) సముచిత వైఖరులు పెంపొందుట
(4) స్థానికులను పరిచయం చేయుట

91. ఉపాధ్యాయుడు స్వయంగా ఒక్కో విద్యార్థితో లేదా విద్యార్థులందరితో మాట్లాడటానికి భాషాప్రయోగశాలలో ఏర్పాటయ్యే గది

(1) నియంత్రణ గది
(2) శ్రవణ గది
(3) సలహాదారు గది
(4) అభ్యాస గది

92. విద్యార్థులలో సమగ్రాభివృద్ధి అంటే ఏమిటి?

(1) శారీరక, మానసిక, నైతిక, సాంఘిక, సంజ్ఞానాత్మక రంగాలలో అభివృద్ధి
(2) సాంస్కృతిక, నైతిక, శారీరక, మానసిక రంగాలలో అభివృద్ధి
(3) మానసిక, శారీరక, సంజ్ఞానాత్మక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి
(4) మానసిక, శారీరక, సంజ్ఞానాత్మక, కళా రంగాలలో అభివృద్ధి

93. తరగతిలో వివిధ కృత్యాలలో పాల్గొంటున్నప్పుడు, బోధన జరుగుతున్నప్పుడు, విద్యార్థులు ఏవిధంగా నేర్చుకుంటున్నారో పరిశీలించి నమోదు చేయడం ద్వారా వారి అభ్యసనాన్ని మెరుగుపరచడానికి ఉపకరించే మూల్యాంకనం ఏది?

(1) స్వీయ మూల్యాంకనం
(2) సంగ్రహణాత్మక మూల్యాంకనం
(3) అంతర్గత మూల్యాంకనం
(4) నిర్మాణాత్మక మూల్యాంకనం

94. మదింపు సాధనాల ఎంపికలో, మదింపు సాధనాలలోని పరీక్ష అంశాలు రూపొందించే క్రమంలో, దృష్టి యందుండాల్సిన అంశము:

(1) మదింపు దృక్పథాలు
(2) అభ్యసనమితులు
(3) బోధనాభ్యసన ప్రక్రియలు
(4) మూల్యాంకన విధానాలు

95. క్రింది వ్యాఖ్యలలో సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని వివరించే సరియైన వ్యాఖ్య ఏది?

(1) ఒక పాఠ్యప్రణాళిక నిర్వహణ పూర్తయిన తరువాత విద్యార్థులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అప్పటికప్పుడు తరగతిలో నిర్వహించబడుతుంది
(2) కోర్సు పూర్తయిన తరువాత పిల్లల అభ్యసన పరిమితుల యొక్క నిర్ధారణ నిమిత్తం నిర్వహించబడుతుంది
(3) కోర్సు మొత్తం లేక నిర్ధారిత పాఠ్యప్రణాళిక పూర్తయిన తరువాత పిల్లల సాధనను పరీక్షించే పద్ధతి
(4) పరిశీలన, పరిపుచ్ఛ కృత్యసాక్ష్యాల ఆధారంగా విద్యార్థి ప్రగతిని నిర్ధారిస్తుంది

96. క్రింది వాటిలో మూల్యాంకనం స్వభావానికి భిన్నంగా ఉన్న వ్యాఖ్యను గుర్తించండి.

(1) నేర్చుకోవడంలో భాగంగానే మూల్యాంకనం
(2) నేర్చుకోవడాన్ని మెరుగుపరచడానికి మూల్యాంకనం
(3) అభ్యసనం యొక్క మూల్యాంకనం
(4) నేర్చుకోవడంలో పోటీని పెంచడానికి మాత్రమే మూల్యాంకనం

97. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని మొదటిసారిగ ప్రవేశపెట్టిన సంస్థ ఏది?
(1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
(2) జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ
(3) కేంద్ర మాధ్యమిక విద్యాసంస్థ
(4) సాంఘిక సంక్షేమ మరియు గురుకుల పాఠశాలల సంస్థ

98. క్రింది వాటిలో 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' భావనకు సంబంధించిన రెండు కీలకాంశాలు ఏవి? (దిగువున ఇచ్చిన వాటిలో సరైన సమాధానాలు గల జంటను గుర్తించండి)

| | | | |
|---|---|---|---|
| అ. | నిరంతరత | ఆ. | లక్ష్యాత్మకత |
| ఇ. | సమగ్రత | ఈ. | ఔపయోగికత |

(1) అ, ఆ (2) అ, ఇ (3) ఆ, ఈ (4) అ, ఈ

99. దిగువున ఇవ్వబడిన నిశ్చయవాక్యం (ని), హేతువాక్యం (హే) యొక్క తప్పొప్పులను గుర్తించండి.
నిశ్చయవాక్యం (ని) : పిల్లల భాగస్వామ్యం - ప్రతిస్పందనలు, రాతపనులు, ప్రాజెక్టుపనులు, లఘుపరీక్ష ఆధారంగా నిర్మాణాత్మక మదింపు చేయాలి.
హేతువాక్యం (హే) : ఎందువలనంటే, ఆయా అంశాల పరిశీలన, పిల్లలు అభ్యసించే విధానాన్ని మదింపు చేయడానికి, వారి అభ్యసనను మెరుగుపరచడానికి తగిన సూచనలు ఇవ్వడానికి ఉపకరిస్తుంది.
(1) (ని), (హే) రెండూ సరైనవి (2) (ని) సరైనది, (హే) సరైనది కాదు
(3) (హే) సరైనది, (ని) సరైనది కాదు (4) (ని), (హే) రెండూ సరైనవికావు

100. దిగువ మొదటివరుసలోని అంశాలతో సరిపోయే రెండో వరుసలోని అంశాలను గుర్తించండి.

| | మొదటి వరుస | | రెండో వరుస |
|---|---|---|---|
| అ. | ప్రశ్నాపత్రంలోని ప్రశ్నలు రూపొందించిన విధానంలో సందిగ్ధతలకు చోటుండకూడదు | య. | ఔపయోగికత |
| ఆ. | మాపనం చేయదలచుకున్న అంశాలనే మాపనం చేసేదిగా ప్రశ్నాపత్రం ఉండాలి | ర. | వస్త్వాశ్రయత |
| ఇ. | పరీక్ష నిర్వహణలో, సమాధానపత్రాలను దిద్దటంలో, వ్యాఖ్యానించడంలో సౌలభ్యత ఉండేట్లుగా ప్రశ్నాపత్రాన్ని రూపొందించాలి | ల. | విశ్వసనీయత |
| ఈ. | సమాధాన పత్రాలను ఎవరు ఎన్నిసార్లు దిద్దినా గణనలు ఒకేవిధంగా వచ్చేట్లు, ప్రశ్నాపత్రం ఉండాలి | వ. | ప్రామాణికత |

మొదటివరుసలోని అ ఆ ఇ ఈ లకు వరుసగా రెండో వరుసలోని అంశాలు

| | అ | ఆ | ఇ | ఈ |
|---|---|---|---|---|
| (1) | ర | య | వ | ల |
| (2) | వ | ల | ర | య |
| (3) | ర | య | ల | వ |
| (4) | ల | వ | య | ర |

## SPACE FOR ROUGH WORK